


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 190 | కర్నూలు | ఆదివారం 23-08-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

**ఆగస్టు 31న వెలిగొండ ద్వారా నీళ్ల విడుదల**
**మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం అందించిన సీఎం**
**నిర్వాసితులకు చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి**
**48 రోజుల్లో రూ.768 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం**



అమరావతి, ఆగస్టు 22 (శ్రీచక్ర) మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సీఎం చేతుల మీదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా-గోదావరి- కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రత వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ నెల 31 తేదీన వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను."అని ముఖ్యమంత్రి అన్నారు.

**వునరావాస ప్యాకేజీ పై నిర్వాసితుల సంతృప్తి**

గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సీఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని..తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.అత్యాధునిక

# అనకాపల్లికి గోదావరి నీళ్లు తెప్పిస్తాం

**వచ్చే నెలలోనే నీటిని రప్పించి చెరువులు నింపుతాం**
**అనకాపల్లి పర్యటనలో సిఎం చంద్రబాబు**



అనకాపల్లి,ఆగస్ట్22((శ్రీచక్ర) అనకాపల్లికి నీళ్లు తెచ్చే బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని.. జిల్లాలో ప్రతి చెరువు, రిజర్వాయర్లను నింపుతామని వెల్లడించారు. సెప్టెంబర్ తొలి వారంలోనే అనకాపల్లికి నీళ్లు తెచ్చి చూపిస్తామని పేర్కొన్నారు. 'మేం చేస్తున్న పనులను అభినందిస్తే అదే పెద్ద కిక్' అని చెప్పుకొచ్చారు. జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి అంటే బెల్లం ఒక్కటే కాదని.. ఇండస్ట్రియల్ ఏరియా అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలోనే అనకాపల్లి జిల్లా నం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మంచిపనులు చేస్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం మండిపడ్డారు. విమర్శలు చేసేవారికి డేటా సెంటర్ అంటే తెలియదని విమర్శించారు. ఇప్పటి వరకు డేటా సెంటర్ ప్రారంభం కాలేదని, తాగడానికి నీళ్లు లేవంటూ దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. డేటా సెంటర్లతో ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ అమరావతికి వస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే ం తి టెక్నాలజీ నేర్పాలని సూచించారు. ం తి నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని జయించవచ్చారు.భివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదని.. పర్యావరణ పరిరక్షణ కూడా అభివృద్ధిలో భాగమే అని చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారుకావాలని సూచించారు. ఆడబిడ్డల కోసం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను 4 నెలలకోసారి జమ చేస్తామన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు పెట్టుకుంటే గ్యాస్‌తో కూడా అంత పని ఉండదని అన్నారు. ÷రిడ్డలి పార్టీ అరాచకాన్ని నమ్ముకుందని.. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. చాలాచోట్ల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వైసీపీ తప్పులను సరిదిద్దడానికి మూడేళ్లు పట్టిందన్నారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆ÷ూఅలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు నిజాయితీగా ఉంటే తప్పుడు రాజకీయాలు చేసేవాళ్లు భయపడతారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# ఫ్లోరైడ్ జిల్లాలకు వరంగా వెలిగొండ

**ఆయా ప్రాంతా ప్రలజ నీటి కష్టాలు తొలగిపోతాయి**
**మంత్రి నిమ్మల రామానాయుడు**

అమరావతి,ఆగస్ట్22(శ్రీచక్ర) ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు వెలిగొండ ప్రాజెక్ట వరమని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల నీటి కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 31న వెలిగొండను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల మాట్లాడారు. ఈ సందర్భంగా ఆగస్టు 31న వెలిగొండ టన్నెల్స్ నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు సీఎం చంద్రబాబు విడుదల చేస్తారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చిన త్యాగధనులకు



పరిహారం ఇచ్చాకే నీళ్లు వదలాలని చంద్రబాబు చెప్పారన్నారు. ఈ మేరకు 40 రోజుల్లోనే మూడు దశల్లో రూ.760 కోట్లను వెలిగొండ నిర్వాసితులకు ఇచ్చామని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ల వ్యవధిలోనే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు రూ.3 వేల కోట్లు పంపిణీ చేశామన్నారు. వెలిగొండలో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు.,÷లిగొండ పనులు పూర్తి కాకుండానే వైఎస్ జగన్ నాడు ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశారని నిమ్మల మండిపడ్డారు. ఈ సందర్భంగా మూడు దశాబ్దాల కలను సీఎం చంద్రబాబు నిజం చేస్తున్నారని ప్రశంసించారు. ఎల్-నినో వంటి క్లిష్ట సమయంలోనూ నల్లమల సాగర్‌కు 10.5 టీఎంసీల జలాలను తీసుకొస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం అవుతుందని మంత్రి ఆకాంక్షించారు.

# రార్స్ నుంచి కలెక్టరేట్‌ను తరలించాలి

**నంద్యాలలో పెరుగుతున్న డిమాండ్.. రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని కాపాడాలి**
**అఖిలపక్ష సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్**

నంద్యాల, ఆగస్టు 22 (శ్రీచక్ర) : 125 సంవత్సరాల చరిత్ర కలిగిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (రార్స్ ) ప్రాంగణం నుంచి నంద్యాల జిల్లా కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి, వ్యవసాయ పరిశోధనలకు పూర్తిస్థాయిలో అవకాశం కల్పించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. రార్స్ ప్రాంగణంలో కలెక్టరేట్ కొనసాగడం వల్ల వ్యవసాయ పరిశోధనలు, పర్యావరణం, రైతుల ప్రయోజనాలకు నష్టం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. గత శుక్రవారం నంద్యాల గాంధీ చౌక్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగాబొజ్జా దశరథ రామిరెడ్డితో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ ఖీంఖీూ నుంచి కలెక్టరేట్‌ను తొలగించి, వ్యవసాయ పరిశోధనలకు అనుకూలమైన వాతావరణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు వరంగా నిలిచిన రార్స్ నంద్యాల:** రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా ప్రకటించిన అనంతరం ఖాళీగా ఉన్న భవనాలను కలెక్టరేట్ కోసం వినియోగించారని, అయితే ఈ నిర్ణయం తీసుకునే సమయంలో 125 సంవత్సరాల చరిత్ర కలిగిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం భవిష్యత్తుపై తగినంతగా ఆలోచించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రార్స్ లో వ్యవసాయ పరిశోధనలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నాబార్డ్ , వ్యవసాయ విశ్వవిద్యాలయ నిధులతో నిర్మించిన భవనాలు, ఆడిటోరియం తదితర సదుపాయాలను కలెక్టరేట్ కోసం వినియోగించుకోవడం వల్ల పరిశోధనలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు, వ్యవసాయ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల రార్స్ నుంచి రైతులకు ఉపయోగపడే అనేక నూతన వంగడాలు అందుబాటులోకి వచ్చాయని వారు గుర్తుచేస్తున్నారు. పత్తిలో నరసింహ రకం, వరి పంటలో సోనా మసూరి, నంద్యాల సోనా వంటి రకాలతో పాటు శనగ, జొన్న, కొర్ర, మొక్కజొన్న, పొగాకు తదితర పంటల్లో నూతన వంగడాల అభివృద్ధిలో ఈ పరిశోధనా కేంద్రం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

**ప్రజల రాకతో పరిశోధనలకు ఆటంకం:** కలెక్టరేట్‌తో పాటు మెడికల్ కళాశాల భవనాలు కూడా పరిశోధనా ప్రాంగణంలోకి రావడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు,అధికారులు,వాహనాలు రాకపోకలుసాగిస్తున్నాయని, దీనివల్ల వాహన కాలుష్యం పెరిగి పరిశోధనా వాతావరణంపై ప్రతికూల ప్రభావం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పరిశోధనలకు ప్రశాంతమైన వాతావరణం అవసరమని, అందువల్ల రార్స్ ప్రాంగణాన్ని ప్రభుత్వ కార్యాలయాల రాకపోకల నుంచి విముక్తి చేసి పరిశోధనలకు మాత్రమే వినియోగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**కలెక్టరేట్‌కు ప్రత్యామ్నాయ స్థలాలపై చర్చ :** కలెక్టరేట్ నిర్మాణానికి నంద్యాలలో అనువైన స్థలాలకు కొదవ లేదని ప్రజలు, మేధావులు పేర్కొంటున్నారు. బొమ్మలసత్రం నుంచి గాంధీనగర్ మధ్యలో ఉన్న సెమెన్ బ్యాంక్ (ఘనీకృత వీర్య కేంద్రం) పరిధిలోని సుమారు 20 ఎకరాల స్థలాన్ని ప్రత్యామ్నాయంగా పరిశీలించవచ్చని సూచిస్తున్నారు. ఈ ప్రాంతం హైవేకు ఆనుకుని ఉండటంతో పాటు రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని, సమీపంలో అతిథి గృహం, ఆర్డీఓ కార్యాలయం వంటి ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఉన్నందున కలెక్టరేట్‌కు అనుకూలంగా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. సెమెన్ బ్యాంక్‌ను మహానంది ఫారం ప్రాంతానికి తరలించే అంశాన్ని కూడా గతంలో పరిశీలించిన నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వ భూమిని వినియోగించుకుని ప్రస్తుత సెమెన్ బ్యాంక్ స్థలాన్ని కలెక్టరేట్ నిర్మాణానికి ఉపయోగించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా రార్స్ ఎదురుగా ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన స్థలాన్ని కూడా ప్రత్యామ్నాయంగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు.

**చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలి:** కలెక్టరేట్‌ను రార్స్ నుంచి తరలించాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సానుకూలంగా స్పందించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి కోరారు. నంద్యాల ప్రాంత రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఖీంఖీూను పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్‌కు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్నిఎంపిక చేసి నూతనభవన నిర్మాణానికిచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. "నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో ముందుకు వస్తే నంద్యాలలో కలెక్టరేట్ నిర్మాణానికి అనువైన స్థలాలకు కొదవ లేదు. రైతుల ప్రయోజనాలు, వ్యవసాయ పరిశోధనల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలి" అని అఖిలపక్ష సమావేశంలో వక్తలు కోరారు. (ఎస్.ఆర్. శరీఫ్, సీనియర్ జర్నలిస్ట్, నంద్యాల)

# పొగాకు రైతులకు మెరుగైన ధర ఇవ్వాలి

**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రైతు సంఘాల నేతలు**

విజయవాడ, ఆగస్టు 22 (శ్రీచక్ర) పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పించాలని పలు రైతు సంఘాల రాష్ట్ర నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం రైతు ఏపి సంఘాల సమన్వయ సమితి సమావేశం బాలోత్స భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వరరావు మాట్లాడుతూ అధిక దిగుబడి పండిన పొగాకు వాణిజ్య పంటకు మెరుగైన ధర కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు సాకుగా చూపించవద్దని డబల్ ఇంజన్ సర్కారులను వడ్డే ప్రశ్నించారు. కొనుగోలు మందగించిందని, నిల్వలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ సివి రకం పొగాకును కిలో 210 నుంచి 350 రూపాయలకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వర్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కంపెనీలు, వ్యాపారులు గ్రామాల్లోకి ప్రవేశించి, ఇష్టారీతున పొగాకు కొనుగోలు వారిని ఈ సందర్భంగా నిలదీశారు. పోగాకు బేళ్లను బేరులో మంట పెట్టే వారికి రుణ సౌకర్యం కల్పించారని, వడ్డీ ప్రభుత్వం కడుతుందని, ఈ విధానం సాగుచేసే రైతులకు, కౌలు రైతుల దరిచేరదన్నారు. ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీల సేవలో తలమునకలైందని మండిపడ్డారు. రైతులకు మాత్రం మొండి చేయి చూపించిందన్నారు. ఏపి రైతు సంఘం అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ ఐటిసి కంపెనీ సొరవ తీసుకుని ఇప్పటికైనా పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 1995 నాటి పరిస్థితులు కల్పించవద్దని, ఆ సంవత్సరం పొగాకు రైతులు అధికంగా ఆత్మహత్యలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు తప్పని పరిస్థితని నిట్టుర్చారు. పొగాకులో 27 రకాలు ఉన్నాయని, రకాన్ని బట్టి ధర కాకుండా అన్ని రకాల పంటలకు ఒకే ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## రూపాయి బియ్యంతో దళారుల దందా

ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్రమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అందిస్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకాడకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ది అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్దిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు-పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ. 10 నుండి రూ. 15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ. 20 నుండి రూ. 25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్దిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీసైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ది పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోనంత వరకు ఈ దందా ఆగదు.

# ఎల్ఎల్‌సీ నీరు ప్రస్తుతానికి తాగునీటి అవసరాలకే

## తాగునీటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన నీటిని ఆరుతడి పంటలకు వారబందీ పద్ధతిలో అందించే అవకాశం:ఇంచార్జి జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు,ఆగస్టు22(శ్రీచక్ర): వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్‌సీ) ద్వారా అందుబాటులో ఉన్న నీటిని ప్రస్తుతానికి తాగునీటి అవసరాలకే వినియోగించాలని నిర్ణయించి నట్లు ఇంచార్జిజిల్లాకలెక్టర్‌నూరుల్‌ఖమర్‌తెలిపారు.తాగునీటి అవసరాలుపూర్తిగా తీరిన అనంతరం నీరు మిగిలితే, ప్రభుత్వ, ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆరుతడి పంటలకు వారబందీ పద్ధతిలో నీటిని అందించేఅంశాన్నిపరిశీలిస్తామని వెల్లడించారు. 2026-27 ఖరీఫ్ కాలానికి సంబంధించి కర్నూలు జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, సాగునీటి పరిస్థితులు, వివిధ ప్రాజెక్టులకు నీటి విడుదల తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 27 మండలాల్లో కేవలం ఐదు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని, మిగిలిన 22 మండలాల్లో వర్షపాత లోటు నెలకొందన్నారు. జిల్లావ్యాప్తంగా సగటున సుమారు 37 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని ఏప్రిల్ నుంచే ముందస్తుగా గుర్తించి రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రామాల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తక్కువ నీటిని వినియోగించే పంటలను సాగు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ ముందస్తు చర్యల ఫలితంగా జిల్లాలో ఈ ఏడాది పంటల సరళిలో గణనీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. రైతులందరికీ పంటల బీమా చేయించినట్లు ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పంటల బీమా కవరేజ్ గణనీయంగా పెరిగిందన్నారు. తొలుత జూలై 15 వరకు ఉన్న బీమా గడువును ప్రభుత్వంతో,బీమాసంస్థలతోచర్చించి జూలై 31 వరకు, కొన్ని పంటలకు ఆగస్టు 15 వరకు పొడిగించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

**తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత:** భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తుంగభద్ర డ్యాం నుంచి విడుదలైన 1.5 టీఎంసీల నీటితో అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపినట్లు నూరుల్ ఖమర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని సాగునీటికి వినియోగిస్తే రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, తాగునీటి కోసం కేటాయించిన నీటిని సాగునీటికి వినియోగించకుండా అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకా 10.455 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నాయని చెప్పారు. తాగునీటి అవసరాల కోసం ఇండెంట్ సమర్పిస్తామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం సమర్పించే ఇండెంట్‌ను తాగునీటి అవసరాలకే వినియోగిస్తామని పేర్కొన్నారు. తాగునీటి అవసరాలు తీరిన తర్వాత నీరు మిగిలితే ప్రభుత్వంతో, ఉన్నతాధికారులతో చర్చించి సాగునీటికి ఎంతమేర నీటిని కేటాయించవచ్చో నిర్ణయిస్తామని ఇంచార్జి కలెక్టర్ స్పష్టం చేశారు.

**నీటిపారుదల సలహా మండలి కీలక తీర్మానాలు:** సమావేశంలో తుంగభద్ర జలాశయంలోని నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తుంగభద్ర దిగువ కాలువ పరిధిలో తాగునీటి అవసరాల కోసం 90 రోజుల పాటు నీటిని తీసుకుని, మిగిలిన నీటిని ఆరుతడి పంటలకు వారబందీ పద్ధతిలో అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం తక్షణమే 670 క్యూసెక్కుల నీటి విడుదలకు తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ సమర్పించాలని తీర్మానించారు. కర్నూలు నగర పరిసర ప్రాంతాలు, కల్లూరు, కోడుమూరు మండలాల తాగునీటి అవసరాల దృష్ట్యా హంద్రీ?నీవా సుజల స్రవంతి పథకం నుంచి హంద్రీ నదికి లద్దగిరి, కృష్ణగిరి స్లూయిస్‌ల ద్వారా చెరో 150 క్యూసెక్కుల నీటిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. కర్నూలు నగరం, గాజులదిన్నె ప్రాజెక్టుపై ఆధారపడిన ప్రాంతాల తాగునీటి అవసరాల కోసం హంద్రీ?నీవా ప్రాజెక్టు నుంచి గాజులదిన్నె జలాశయానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలూరు బ్రాంచ్ కాలువ పరివాహక ప్రాంతంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని హంద్రీ?నీవా ప్రాజెక్టు నుంచి ఆలూరు బ్రాంచ్ కాలువకు నీటిని అందించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.తుంగభద్ర నదీ జలాల వినియోగం కోసం ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీ అజెండాలో గుండ్రేవుల జలాశయ నిర్మాణ అంశాన్ని చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే హంద్రీ?నీవా ప్రాజెక్టు నుంచి గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటి సరఫరా కోసం ఉద్దేశించిన స్లూయిస్ పరిమాణాన్ని పెంచాలని కోరుతూ తీర్మానించారు.

**ఖరీఫ్ పంటలకు నీరు ఇవ్వాలి:** జెడ్పీ చైర్మన్‌జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో పూర్తిస్థాయిలో నీరు ఉన్నందున ఖరీఫ్ పంటల కోసం నీటిని విడుదల చేయాలని కోరారు. ఎల్ఎల్‌సీ ద్వారా జిల్లాకు వచ్చే నీటిని కర్ణాటక రైతుల చౌర్యానికి గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నీటిని నిల్వ చేసుకునేలా కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి ఎమ్మెల్యే గౌరు చరిత**

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కల్లూరు మండలంలోని హంద్రీ?నీవా పరివాహక ప్రాంతంలో సుమారు ఎనిమిది గ్రామాలు ఉన్నాయని, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆయా గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. ప్రజలతో పాటు పశువులకు కూడా తాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రస్తుతం హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 3,000 క్యూసెక్కులకు పైగా నీరు ప్రవహిస్తున్నందున, ఎనిమిది గ్రామాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి 150 క్యూసెక్కులు, లద్దగిరి సమీపంలోని స్లూయిస్ నుంచి మరో 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరారు. గ్రామాల్లో బోర్లు పూర్తిగా ఎండిపోయిన నేపథ్యంలో హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని హంద్రీ నదిలోకి విడుదల చేస్తే తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమవడంతో పాటు భూగర్భ జలాలు రీఛార్జ్ అయి బోర్లలో నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందన్నారు. కల్లూరు మండలంలోని ఉలిందకొండ చెరువుకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాలని, గాజులదిన్నె ప్రాజెక్టుకు హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి నీటిని విడుదల చేసి పరిసర గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చాలని కోరారు. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కర్నూలు జిల్లా ప్రజల చిరకాల కోరిక అని, ఈ ప్రాజెక్టును హై పవర్ కమిటీ పరిధిలోకి తీసుకురావాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి: కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డ్యామ్‌ల నుంచి జిల్లాకు కేటాయించిన నీటి పరిమాణం కంటే జిల్లా సరిహద్దుకు వాస్తవంగా ఎంత నీరు చేరిందన్నదే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.కోడుమూరు నియోజకవర్గం, కల్లూరు మండలంలోని హంద్రీ నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎల్ఎల్‌సీ ద్వారా అందుబాటులోకి వచ్చే నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరారు. పసుపుల, బి.తాండ్రపాడు గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, బి.తాండ్రపాడు చెరువులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించి నీటి ఎద్దడిని తక్షణమే నివారించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. జలవనరుల శాఖ ఎస్ఈ శైలేశ్వర్ జిల్లాకు సంబంధించిన నీటి కేటాయింపులు, విడుదల తదితర అంశాలను సభ్యులకు వివరించారు. సమావేశంలో హంద్రీ?నీవా ఎస్ఈ రాజన్ బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు వెంకట శివప్రసాద్, రమాకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హుసేన్ సాహెబ్, ధర్మారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, సీపీఓభారతి,హార్టికల్చర్ అధికారి రాజా కృష్ణారెడ్డి, ఇరిగేషన్ శాఖ డీఈలు, నీటిపారుదల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ఘనంగా జాబ్ డ్రైవ్

## 101 ఉద్యోగ ఖాళీలకు 750 మంది నిరుద్యోగ యువత హాజరు






కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ? కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ డ్రైవ్‌కు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 750 మంది నిరుద్యోగ యువత ఈ జాబ్ డ్రైవ్‌కు హాజరై ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ జాబ్ డ్రైవ్‌లో వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని మొత్తం 101 ఉద్యోగ ఖాళీలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, అనుభవం తదితర అంశాలను పరిశీలిస్తూ ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. కార్యక్రమాన్ని డి ఆర్ ఓ సి. వెంకటనారాయణమ్మ, జీఎండీఐసీ డి. సంజీవ రాజు, డిసో దీప్తి, డీఎస్డీఓ ఎల్. ఆనంద్ రాజ్ కుమార్ పర్యవేక్షించారు. వివిధ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను కల్పించే ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలతో యువతను అనుసంధానం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ? కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి జాబ్ డ్రైవ్‌ల ద్వారా నిరుద్యోగ యువత తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులతో నేరుగా ఇంటరాక్ట్ అయి ఉద్యోగాలు పొందేందుకు మంచి అవకాశం లభిస్తోందని అధికారులు పేర్కొన్నారు.జాబ్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించడం పట్ల డీ ఆర్ ఓ సి. వెంకటనారాయణమ్మ, జీఎండీఐసీ డి. సంజీవ రాజు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అధికారులు, కంపెనీల ప్రతినిధులు, కార్యక్రమంలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు అభినందనలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర సాధనకు అందరూ సహకరించాలి:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, ఆగస్టు, 22 (శ్రీచక్ర): స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రమించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ, రామునాయక్ కలెక్టరేట్ ఎఓ సుభాకర్ రావు, డిఎస్ఓ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర ? స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందాలన్నారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమని, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ? స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా జిల్లా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.



# చిప్పగిరిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





చిప్పగిరి, ఆగస్టు 22 (శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో చిప్పగిరి మండల కేంద్రంలోని శ్రీ గోవిందప్ప స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా ప్రతిరోజూ స్మాత్మానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాయి. స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శుక్రవారం నిర్వహించిన గోపూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బళ్లారి దత్తపీఠం జె. శాంతమ్మ ఆధ్వర్యంలో భగవద్గీత గోల్డ్ మెడలిస్ట్ పి. నీరజాక్షి, వై. రజనీ, పి. ఆదిలక్ష్మి బృందం నిర్వహించిన భగవద్గీత పారాయణం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. సమాజంలో భక్తి భావనను పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, ధార్మిక విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నాగనాథనహళ్ళి రాఘవాచార్, ఎల్. రామచంద్ర, పి. గురుప్రసాద్, పి.వి.యం. చెన్నవీరయ్యస్వామి, యం. లక్ష్మీనారాయణ, ఎస్. లోకేశ్, పి. షణ్ముఖ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానాల పరిరక్షణకు కాంగ్రెస్ కృషి

**క్రీడాకారులు, కోచ్‌ల సమస్యలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ రావు**



కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): కర్నూలులోని సిల్వర్ జూబ్లీ కళాశాల గ్రౌండ్‌లో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో పాటు అథ్లెటిక్స్, వాలీబాల్, షటిల్ తదితర క్రీడల్లో సాధన చేస్తున్న క్రీడాకారులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ రావు, నాయకులు కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారుల కోచ్‌లతో కూడా మాట్లాడి వారికి ఎదురవుతున్న ఇబ్బందులు, మైదానాల కొరత తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ రావు మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హయాంలో క్రీడా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని, క్రీడా శాఖ ఏర్పాటుతో పాటు క్రీడాకారులకు స్పోర్ట్స్ రిజర్వేషన్ వంటి అవకాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలు వాకింగ్, రన్నింగ్, వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు అనేక మైదానాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక క్రీడా మైదానాలు నిర్వీర్యమవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు క్రీడలు ఆడేందుకు అవసరమైన మైదానాలు లేకపోవడం, ఉన్న మైదానాలు సైతం ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా మైదానాలను పరిరక్షించడంతో పాటు క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ నాయకుడు లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులు, కోచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. త్వరలో దేశవ్యాప్తంగా క్రీడాకారులసమస్యలనునమోదు చేసుకునేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు తమ సమస్యలను ఆ యాప్ ద్వారా తెలియజేస్తే, వాటిని సంబంధిత స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు దేశానికి గర్వకారణమని, వారికి అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ, మైదానాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జిలాన్ బాషా, కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంత రత్న మాదిగ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ రజాక్ వలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

# కర్నూలులో ఘనంగా ముగిసిన ఉచిత ఏఐ ఫిల్మ్ మేకింగ్ శిక్షణ తరగతులు





కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): కర్నూలులో నిర్వహించిన ఉచిత ఏఐ ఫిల్మ్ మేకింగ్ క్లాసులు?2026 విజయవంతంగా ముగిశాయి. అనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ గ్రామాల నుంచి 60 మందికి పైగా సినీ ఔత్సాహికులు, యువత, కంటెంట్ క్రియేటర్లు, మీడియా రంగానికి చెందిన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ మేకర్, డైరెక్టర్ రషీద్ బాషా ఏఐ ఆధారిత ఫిల్మ్ మేకింగ్‌పై పాల్గొనేవారికి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన చిత్రాలు, వీడియో కంటెంట్‌ను రూపొందించే విధానాలను వివరించారు. శిక్షణలో భాగంగా ఏఐ ద్వారా స్క్రిప్ట్ రైటింగ్, ఇమేజ్ క్రియేషన్, వీడియో జనరేషన్, ఏఐ వాయిస్ ఓవర్, మ్యూజిక్ కంపోజిషన్, మొబైల్ వీడియో ఎడిటింగ్ తదితర అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. పాల్గొనేవారితో వివిధ ఏఐ టూల్స్‌ను వినియోగించి కంటెంట్ రూపొందించే విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా రషీద్ బాషా మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్, ఏఐ సాంకేతికతను ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన కంటెంట్‌ను రూపొందించే అవకాశాలు నేడు అందరికీ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. యువత ఏఐ సాంకేతికతను సృజనాత్మకంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించుకుని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో యువత, సినీ ఔత్సాహికులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఏఐ ఫిల్మ్ మేకింగ్‌పై మరిన్ని ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనం ప్రారంభం

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కర్నూలు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిజిటల్ స్క్రీన్‌తో కూడిన అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రజలు, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై మరింత అవగాహన పెంచడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అధునాతన వాహనంలోని డిజిటల్ స్క్రీన్‌పై ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతకు సంబంధించిన అవగాహన వీడియోలను ప్రదర్శిస్తామని చెప్పారు. హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం తదితర కారణాలతో జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను కూడా ప్రదర్శించి, ప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు:** ఈ అవగాహన వాహనాన్ని కర్నూలు నగరంలోని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా రద్దీ ప్రాంతాలను గుర్తించి, వివిధ ప్రదేశాల్లో, వివిధ సమయాల్లో తిప్పుతూ ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తామని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడంతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంచేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు



రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఇలాంటి ప్రమాద కరమైన విధానాలకు స్వస్తి పలికేలా ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు.

**డివైడర్లు, వన్‌వేలతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ:** కర్నూలు నగరంలో అవసరమైన ప్రాంతాల్లో డివైడర్లు, వన్‌వేలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సురక్షితంగా వాహనాలు నడుపుతూ రోడ్డుప్రమాదాలనివారణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

**దాతలకు జ్ఞాపికలు అందజేత:** అనంతరం సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి సహకరించిన దాతలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ పార్టీ పోలీసులకు యూనిఫాం, షూస్ అందజేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): రాబోయే ఎన్నికలు, వీవీఐపీ/వీఐపీ పర్యటనల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక పోలీసు బృందాలను సిద్ధం చేస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. విధుల్లో భాగంగా అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని స్పెషల్ పార్టీ పోలీసులకు సూచించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శనివారం ప్రత్యేక పోలీసుబృందాలుగా ఏర్పాటుచేసిన 30మందిస్పెషల్ పార్టీ పోలీసులకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ యూనిఫాం, షూస్ అందజేశారు. ఈ సందర్భంగాఎస్పీవిక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు, వీవీఐపీ/వీఐపీ పర్యటనలను దృష్టిలో ఉంచుకుని స్పెషల్ పార్టీ పోలీసులను ప్రత్యేక బృందాలుగాఏర్పాటుచేశామనితెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా :** శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సమాచార సేకరణలో అప్రమత్తంగా





వ్యవహరించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఎన్నికలు, వీవీఐపీ పర్యటనలకు ప్రత్యేక భద్రత :** ఎన్నికల సమయంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. వీవీఐపీ, వీఐపీ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని, ముందస్తు భద్రతా ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. స్పెషల్ పార్టీ పోలీసులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు, ఇతర పోలీసు విభాగాలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్సై ప్రదీప్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాముకాటుతో.. దెబ్బతిన్న కిడ్నీలు... కిమ్స్ కడల్స్ లో విజయవంతంగా చికిత్స

**డయాలసిస్‌తో ఎనిమిదేళ్ల బాలుడికి పునర్జన్మ**
**సకాలంలో పీఐసీయూ చికిత్సతో సాధారణ స్థితికి వచ్చిన బాలుడు**

కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): పాముకాటుతో తీవ్ర స్థాయిలో కిడ్నీలు దెబ్బతిని, మూత్రం తగ్గిపోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఎనిమిదేళ్ల బాలుడికి సకాలంలో అత్యవసర వైద్యం అందించి వైద్యులు ప్రాణాలు కాపాడారు కిమ్స్ కడల్స్ కర్నూలు వైద్యులు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు చికిత్సనందించిన కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ పి. వి. రవి కిరణ్. కర్నూలు జిల్లా సంజమల గ్రామానికి చెందిన రితిక్ (8) బాలుడు ఇంటి ఆవరణంలో ఆడుకుంటున్న సమయంలో ఎడమకాలుకి పాముకాటు వేసింది. కాటు వేసిన ప్రాంతానికి సమీపంలో కొన్ని గంటల పాటు టోర్నికెట్ (గట్టిగా కట్టే వస్త్రం) వేశారు. అనంతరం స్థానికంగా లభించే నాటు వైద్యం కూడా అందించారు. అయితే ఆసుపత్రికి వచ్చే ముందు 24 గంటల్లో బాలుడికి మూత్రం బాగా తగ్గిపోయింది. శరీరంలో వాపు రావడంతో పాటు వేగంగా శ్వాస తీసుకోవడం గమనించారు. అప్పటికే బాలుడికి రక్తంలో క్రియాటినిన్ 7.5 ఎంజి/డిఎల్, యూరియా 170 ఎంజి/డిఎల్‌కు చేరినట్లు గుర్తించాం. దీంతో కిడ్నీల పనితీరు తీవ్రంగా దెబ్బతిన్నదని వెంటనే పీఐసీయూలో చేర్చి కొద్దిరోజుల పాటు హీమోడయాలసిస్, రక్తపోటు నియంత్రణతో చికిత్స అందించగా క్రమంగా కిడ్నీల పనితీరు సాధారణ స్థితికి చేరుకుంది. అధికంగా ఉన్న రక్తపోటును మందులతో నియంత్రించారు. పీఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణ, హీమోడయాలసిస్‌తో పాటు అవసరమైన చికిత్స అందించడంతో బాలుడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. మూత్రం ఉత్పత్తి సాధారణ స్థితికి చేరుకోవడంతో పాటు కిడ్నీల పనితీరు కూడా క్రమంగా సాధారణమైంది. అనంతరం బాలుడిని ఆరోగ్యకరమైన స్థితిలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. పాముకాటు వల్ల కేవలం కాటు ప్రాంతానికే కాకుండా శరీరంలోని ఇతర అవయవాలపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా పిల్లల్లో మూత్రం తగ్గడం, శరీరంలో వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తపోటులో మార్పులు, నరాల బలహీనత, రక్తం కారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. పాముకాటుకు గురైన పిల్లలకు వీలైనంత



త్వరగా వైద్య పరీక్షలు, చికిత్స అందించాలి. స్థానిక వైద్యం లేదా నిరూపణ లేని చికిత్సల కోసం సమయం వృథా చేయడం వల్ల పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ బాలుడి విషయంలో కిడ్నీల పనితీరు తీవ్రంగా దెబ్బతినడంతో సకాలంలో పీఐసీయూలో చేర్చి డయాలసిస్ అందించడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడేయగలిగాం” అని డాక్టర్ రవి కిరణ్ తెలిపారు. పాముకాటు జరిగిన వెంటనే బాధితుడిని సమీపంలోని అత్యవసర వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కాటు వేసిన ప్రాంతానికి గట్టిగా టోర్నికెట్ కట్టడం వంటి పద్ధతులను వైద్యుల సూచన లేకుండా పాటించకూడదని తెలిపారు. ఇలాంటి పద్ధతులు రక్తప్రసరణపై ప్రతికూల ప్రభావం చూపి అదనపు సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వివరించారు. ఈ ఘటన పాముకాటుకు గురైన పిల్లల్లో సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడం, అవయవాల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైనప్పుడు పీఐసీయూ చికిత్స, డయాలసిస్ వంటి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంత కీలకమో తెలియజేస్తోంది.

# ఏసీబీ అధికారులమంటూ ఫోన్‌లు.. డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**అధికారులను అప్రమత్తం చేసిన ఏసీబీ డీఎస్పీ సీతారామారావు**

కర్నూలు, ఆగస్టు 22(శ్రీ చక్ర): ఉమ్మడికర్నూలు జిల్లాలోఏసీబీ అధికారులమంటూ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఫోన్‌లు చేసి బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని ఏసీబీ డీఎస్పీ సీతారామారావు తెలిపారు. గత రెండు వారాలుగా వివిధ శాఖలకుచెందినఅధికారుల నుంచిఈతరహా ఫిర్యాదులు అందుతున్నా యని వెల్లడించారు. ఏసీబీఅధికారులు అని చెప్పుకుంటూ కొందరు వ్యక్తులు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఫోన్‌చేసి.. తమపై ఫిర్యాదులు ఉన్నాయని, అక్రమ ఆస్తులపై విచారణ జరుగుతోందని, కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని డీఎస్పీ తెలిపారు. ఈ వ్యవహారాన్ని ఏసీబీ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారని చెప్పారు.

**ఆత్మకూరులో కేసు నమోదు:** ఏసీబీ అధికారుల పేరుతో డబ్బులు వసూలు చేసిన ఘటనపై ఆత్మకూరులో ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు సీతారామారావు తెలిపారు. తాజాగా ఓమున్సిపల్‌ఉద్యోగినుంచి రూ.2 లక్షలు వసూలు చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చిందని, ఈ వ్యవహారం లో బాధ్యులపై కేసు నమోదు చేసి చట్టపరమైనచర్యలుతీసుకుంటామని చెప్పారు.

**రిటైర్డ్ ఏఈని బెదిరించి రూ.2 లక్షలు వసూలు:** రిటైర్డ్ ఏఈకి ఏసీబీ అధికారులమంటూ ఫోన్ చేసి, ఆయన అక్రమ ఆస్తులపై విచారణ జరుగుతోందని చెప్పి బెదిరింపులకు పాల్పడిన ఘటన కూడా తమ దృష్టికి వచ్చిందని డీఎస్పీ తెలిపారు. అనంతరంఆయన నుంచిరూ.2 లక్షలువసూలు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఏసీబీ అధికారులు ఫోన్ చేసి డబ్బులు అడగరు:** ఏసీబీ అధికారులు ఎవరినీ ఫోన్ చేసి డబ్బులు అడగరని డీఎస్పీ సీతారామారావు స్పష్టం చేశారు. ఏసీబీ అధికారులమని చెప్పి ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు, ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఏసీబీ అధికారుల పేరుతో ఫోన్ చేస్తే.. ఆ వ్యక్తి చెప్పిన వివరాలు, ఫోన్ నంబర్, డబ్బులు డిమాండ్ చేసిన విధానం తదితర సమాచారాన్ని భద్రపరచుకుని వెంటనే ఏసీబీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

**9440446178కు సమాచారం ఇవ్వండి:** ఏసీబీకి సంబంధించిన ఫిర్యాదులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా ఏసీబీ పేరుతో జరుగుతున్న మోసాలపై 9440446178 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని డీఎస్పీ తెలిపారు. ఏసీబీ అధికారుల పేరును దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను బెదిరించి డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఇటువంటి ఫోన్ కాల్స్‌కు భయపడకుండా వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ సీతారామారావు సూచించారు.



# నీటి విషయంలో కర్నూలు జిల్లా ప్రజలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
-పీఎం సూర్యాఘర్ సోలార్ విద్యుత్‌వ్యవస్థ ను సద్వినియోగం చేసుకోవాలి
-మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): నీటి విషయంలో కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆరోపించారు. గోరకల్లు రిజర్వాయర్ నుంచి ఎస్సార్బీసీ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేసి పాణ్యం, బనగానపల్లె నియోజకవర్గాలతో పాటు పరిసర గ్రామాల తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నంద్యాలలోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 134 కిలోమీటర్ల హంద్రీ?నీవా ప్రాజెక్టు నిర్మాణం కోసం రైతులు తమ భూములను త్యాగం చేశారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతంహంద్రీ-నీవా పరివాహక ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరుఅందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హంద్రీ-నీవా చుట్టుపక్కల ఉన్న చెరువులను ముందుగా నీటితో నింపండి బాబు గారు" అని కాటసాని డిమాండ్ చేశారు. గోరకల్లు రిజర్వాయర్ నుంచి ఎస్సార్బీసీ కాలువకు నీటిని విడుదల చేస్తే పాణ్యం, బనగానపల్లె మండలాలతో పాటు పరిసర గ్రామాల్లో తాగునీటి సమస్యకు కొంతవరకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం పోలీసుల అండతో నీటి విడుదలను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తక్షణమే స్పందించి ఎస్సార్బీసీకి నీటిని విడుదల చేయాలని కాటసాని కోరారు. గోరకల్లు రిజర్వాయర్ నుంచి గాలేరు?నగరికి ఏ విధంగా నీటిని అందిస్తున్నారో అదే విధంగా ఎస్సార్బీసీ కాలువకు కూడా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**శ్రీశైలం నీటి వినియోగంపై ఆందోళన:** శ్రీశైలం ప్రాజెక్టులోని నీటిని తెలంగాణ ప్రభుత్వం ప్రతిరోజూ మోటార్ల ద్వారా తరలించడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని కాటసాని ఆరోపించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ప్రజలు, రైతులు, పశువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా మంత్రులు తక్షణమే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి తరలింపును నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కర్నూలు జిల్లా ప్రజల నీటి సమస్యను పరిష్కరించాలని కాటసాని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, రైతులు, పశువులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఇకనైనా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

**పోతిరెడ్డిపాడు పరిస్థితిని పరిశీలించనున్న వైఎస్ఆర్సీపీ నేతలు:** పోతిరెడ్డిపాడు నీటి పరిస్థితిని పరిశీలించేందుకు సోమవారం మాజీ మంత్రి శైలజానాథ్‌తో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులంతా కలిసి వెళ్లనున్నట్లు కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు. అక్కడి నీటి పరిస్థితిని పరిశీలించి, జిల్లా ప్రజల నీటి హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు.

## కర్నూలులో గంజాయి, మత్తు పదార్థాలపై పోలీసుల విస్తృత తనిఖీలు

డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో అనుమానితులకు ప్రత్యేక పరీక్షలు
రైల్వే స్టేషన్, సంకల్‌బాగ్, బస్టాండ్, ఎల్కూర్ బంగ్లా ప్రాంతాల్లో తనిఖీలు

కర్నూలు, ఆగస్టు 22 (శ్రీచక్ర): గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు కర్నూలు నగరంలో పోలీసులు శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సమక్షంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్, కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమసింహ తమ సిబ్బందితో కలిసి కర్నూలు రైల్వే స్టేషన్, సంకల్‌బాగ్, బస్టాండ్, ఎల్కూర్ బంగ్లా తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత యువకులను గుర్తించి, జిల్లా పోలీస్ శాఖకు అందజేసిన డ్రగ్ డిటెక్షన్ కిట్స్ సహాయంతో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవించినట్లు అనుమానం ఉన్న వ్యక్తులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై పోలీసులు యువతకు అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.×అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వాలిగంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కర్నూలు పోలీసులు సూచించారు. అత్యవసర సమాచారం కోసం డయల్ 112, డయల్ 100కు, అలాగే గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ముఖ్యంగా యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.



# వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా
శాంతిభద్రతలు, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి ఎస్పీ సునీల్ షరాన్




నంద్యాల, ఆగస్టు 22 (శ్రీచక్ర): వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన పై జిల్లా ఎస్పీ సునీల్ షరాన్, డి ఆర్ ఓ రాము నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలనీ తెలిపారు. 2024, 2025 సంవత్సరాల్లో చేపట్టిన విధంగానే ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నందున గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరింత సమర్థవంతంగా ఏర్పాట్లును చేయాలని సూచించారు. సెప్టెంబర్ 14 న వినాయక చవితి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. ఉత్సవాలు, నిమజ్జన తేదీలు ముందుగానే ఖరారు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.×పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఇటీవల కలెక్టరేట్ నుంచి 2,500 మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా రహదారుల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆత్మకూరు బస్టాండ్ నుంచి చిన్న చెరువు వరకు నిమజ్జన ఊరేగింపులు జరిగే మార్గాల్లో ఉన్న గుంతలను ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూడ్చి రహదారులను సురక్షితంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఊరేగింపుల సమయంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిమజ్జన, ఊరేగింపు మార్గాల్లో ఎక్కడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తుగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న చెరువు వద్ద ఐదు నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేసీ కెనాల్ అధికారులతో సమన్వయం చేసుకుని నిమజ్జనానికి అవసరమైన స్థాయిలో నీటి మట్టాన్ని నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కేంద్రాల వద్ద 24 గంటల లైటింగ్, పారిశుధ్యం, తాగునీరు, జనరేటర్లు, ఫైర్ సేఫ్టీ, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పెద్ద విగ్రహాల నిమజ్జనానికి నీరు సరిపోని ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి తాత్కాలిక చెరువులు ఏర్పాటు చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈతగాళ్లు, పడవలు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలనీ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన సంఖ్యలో పుట్టీలు, పడవలు, శిక్షణ పొందిన ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అధికారులు 24/7 షిఫ్టుల వారీగా విధుల్లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ, రవాణా శాఖలు ముందుగానే రూట్ డైవర్షన్ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు మంచి కండిషన్‌లో ఉన్న క్రేన్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య, అత్యవసర సేవలు సిద్ధంగా ఉండాలనీ×నిమజ్జన ప్రదేశాల వద్ద 108, 104 అంబులెన్సులతో పాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలకు నంద్యాల జీసీహెచ్ ఆసుపత్రిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎన్నికల పనులు కూడా సమాంతరంగా పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల పరిశీలన, ఓటర్ల జాబితా తదితర పనులను గణేష్ ఉత్సవాల ఏర్పాట్లతో పాటు సమాంతరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు, ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడా జాప్యం లేకుండా శాఖల వారీగా బాధ్యతలు స్పష్టంగా కేటాయించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు శాంతిభద్రతలు, భద్రతా దిశగా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, స్థానిక సమస్యల పరిష్కారం, రాబోయే పండుగలు, కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన ముందస్తు కార్యాచరణ రూపొందించాలన్నారు.వినాయక చవితి సందర్భంగా ముందుగానే రూట్ మ్యాప్ సిద్ధం చేసి ట్రాఫిక్ మళ్లింపు పార్కింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. విగ్రహాల సంఖ్య, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా స్థాయికి నివేదించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఎక్కడైనా ముందస్తుగా సమస్యలు లేదా భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటే వాటిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిలో పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సున్నితమైన ప్రాంతాలుగా ఉన్నప్పటికీ ప్రజల సమైక్య సహకారం, పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ×సమన్వయం, సంయమనం, సామాజిక బాధ్యతతో వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో కలిసి కాలుష్యరహిత వినాయక చవితి పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే సుపరిపాలన సాధ్యం




మంత్రాలయం, ఆగస్టు 22,(శ్రీచక్ర) : తెలుగు దేశం పార్టీ తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ బాధ్యులు రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని రామచంద్రనగర్ కాలనీలో టీడీపీ రెండేళ్ళ నమ్మకం - అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు పై టీడీపీ యువ నేత ఎన్ రాజారెడ్డి , మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు ,నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నభీమ తో కలిసి ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంతకు ముందు స్వర్ణాంధ్ర ? స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి?పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎం సూర్యాఘర్ సోలార్ పై ఇంచార్జి ప్రత్యేక పరిశీలన;-రామచంద్రనగర్ కాలనీలో మద్రి శివకుమార్ , అనిల్ కుమార్ ఇంటి పై ఉన్న సోలార్ విద్యుత్ వ్యవస్థను తహశీల్దార్ రమాదేవి , విద్యుత్ ఏఈ గోవింద , డిప్యూటీ ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి , యువ నేత రాజారెడ్డి తో కలిసి పరిశీలించారు.పీఎం ఘర్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు విధానం, విద్యుత్ వినియోగం, నిర్వహణ, ప్రజలకు అందుతున్న ఎస్సీ ఎస్టీ 100 శాతంసబ్సిడీ ప్రయోజనాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఆదాకు కూడా సౌరశక్తి వినియోగం ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్‌లో మరింతగా పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో , సిఐ దస్తగిరిబాబు , మాధవరం ఎస్ఐ విజయకుమార్ ,మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నభీమ , టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆర్. లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప , చాపల నాగేష్ , మండల ప్రధాన కార్యదర్శి నరసింహ ఆచారి ,, క్లస్టర్ ఇంచార్జి పవన్, రఘు, మల్లి, మాద్రి డేవిడ్, శివ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం..

-సాగు నీరు లేక బోసిపోయిన రిజర్వాయర్లు, తుంగభద్ర నది, ఎల్లెల్సీ కాలువలు
-సాగు చేసిన పంటలకు వర్షాలు లేక సాగునీరందక ఎండిపోతున్న పంటలు..




మంత్రాలయం,ఆగస్టు 22(శ్రీచక్ర) : రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి గ్రామ శివారులో ఉన్న పలు రిజర్వాయర్లలను, ఎండిపోతున్న పంట పొలాలను ఆయనతో పాటు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు/ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి,సి. వి. కాంత రెడ్డి రచ్చుమర్రి గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రిజర్వాయర్లలు, తుంగభద్ర నది, ఎల్లెల్సీ కాలువ లు బోసిపోయాయన్నారు. రైతులు ఆశించిన స్థాయిలో వర్షం లేకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు దిగుబడి లేక లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు, తాగు నీరు లేక రాయలసీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుంగభద్ర డ్యాం లో గతంలో 83 టీఎంసీలు ఉన్నప్పటికీ మన ఏపీ వాటా కింద రావాల్సిన వాటాను ఎల్లెల్సీ, తుంగభద్ర నది నీరిచ్చి అన్నదాతలను ఆదుకోవడం జరిగింది.ఇప్పుడు 93 టీఎంసీలు నీరు ఉన్నప్పటికి ఏపీకి ఎల్లెల్సీ, తుంగభద్ర నది కి రావాల్సిన నీరు కూడా రాలేదు. గత కొద్ది రోజుల క్రితమే మా ఎమ్మెల్యే బళ్లారి లో ఎల్లెల్సీ, తుంగభద్ర నది కి రావాల్సిన నీటి వాటాను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఇక నిర్లక్ష్యం వహిస్తే కర్నూలు కలెక్టరేట్ వద్ద నియోజకవర్గమే కాకుండా జిల్లా లోని రైతాంగంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి దీర్ఘకాలిక ఆలోచన తో అన్నదాతలు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే బీమా చేయించే దని గుర్తు చేశారు... అదే విధంగా ఎల్ నినో తీవ్రత గురించి నియోజకవర్గం లో నిపుణుల పర్యటించిన సమయంలో కూడా రైతులు పూర్తి స్థాయిలో ఆశించిన పంటలు రాక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఇంత వరకు పంట నష్టం ప్రకటించలేదు. కావున బీమ కంపెనీలే కాకుండా కూటమి ప్రభుత్వం కూడా నష్ట పరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.

## సవరణలు సరి చేసుకోవడానికే ప్రత్యేక క్యాంపెయిన్ డేలు జిల్లా కలెక్టర్ విజయ సునీత వెల్లడి



మార్కాపురం ఆగస్టు 22 శ్రీ చక్ర)మార్కాపురం ఓటర్ జాబితాలో సవరణలు సరి చేసుకోవడానికే ప్రత్యేక.క్యాంపెయిన్.డేలు.నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారుసర్ కార్యక్రమంలో భాగంగా శనివారం.తర్లుపాడు. మండలంలోని సీతా నాగులవరం గ్రామంలోని 124, 126 పోలింగ్ కేంద్రాలను, అదేవిధంగా మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న ఆజాద్ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో నాలుగు రోజులపాటు ఈ ప్రత్యేక క్యాంపెయిన్.డే.లు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23, 29 30 తేదీల్లోనూ ఈ క్యాంపెయిన్ డేలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఒక.నియోజకవర్గ నుంచి ఇంకో నియోజకవర్గానికి ఓటర్ మార్పు, పేరు, అడ్రస్ లు సక్రమంగా ఉన్నాయో లేదో సరి చూసుకోవడానికి.ఈ.క్యాంపెయిన్.డే.లు. ఉపయోగపడతాయన్నారు . అదేవిధంగా కొత్తగా ఓటు నమోదుకు బీఎల్వోల దగ్గర.అప్లికేషన్లు.పొందవచ్చన్నారు. ఆయా తేదీల్లో అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని వివరించారు. మ్యాపింగ్ లో ఇబ్బందులు తొలగించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రజలు ప్రత్యక్షంగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ డే లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు .ఈకార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి

**ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా**




మార్కాపురం ఆగస్టు 22 ( శ్రీ చక్ర)జిల్లా కేంద్రమైన మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి. ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులను భారీగా పెంచి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. పోలీస్.శాఖలో.ఎస్సై,.కానిస్టేబుల్.పోస్టుల.సం ఖ్యను.పెం చడం తో.పాటు.వయోపరిమితిని పెంచాలని, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు.మార్కాపురంలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభాకర్ కోరారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలోని అత్యంత వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత.విద్యకు.దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. సీపీఐ సీనియర్ నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఖాసిం, ఏఐటీయూసీ నాయకులు కేశవరావు, శంకర్, దుప్పట్ల కాశయ్య, విద్యార్థులు మణికంఠ, మహేష్, కార్తీక్, శేషయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ వినతులు పరిశీలనలనలో కలెక్టర్

తిరుపతి ఆగస్టు 22: (ఎస్ ఐ ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో బాగంగా ఓటర్ల జాబితా అభ్యంతరాలు వినతులు పై తిరుపతి నియోజకవర్గం జీవకోన అంబేత్కర్ కాలనీ, బైరాగపట్టెడ లో నిర్వహించిన పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తనిఖీ చేశారు.



# పిల్లలు పోటెత్తారు –సార్లు ఎక్కడ

**బడిబాటకు మంచి స్పందన.. ప్రభుత్వ బడుల వైపు పేదింటి పిల్లలు,**





వరదయ్యపాలెం, ఆగస్టు ,22(శ్రీ చక్ర) వరదయ్యపాలెం గోవర్ధనపురం ప్రాథమిక పాఠశాలలో 165 మంది విద్యార్థులుఉపాధ్యాయుల కొరతతో బోధనకు ఆటంకం.వెంటనే అదనపు ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి,వరదయ్యపాలెం: ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతోంది. బడిబాట కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ బడుల వైపు అడుగులు వేస్తున్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం ఇప్పుడు కొత్త సమస్యగా మారుతోంది.వరదయ్యపాలెం మండల కేంద్రంలోని గోవర్ధనపురం ప్రాథమిక పాఠశాలలో ఏకంగా 165 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు ఉండటం విశేషంగా మారింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పిల్లలు పెద్ద సంఖ్యలో ఈ పాఠశాలలో చేరడం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా స్థానికులు పేర్కొంటున్నారు.బడిబాటకు మంచి స్పందనప్రభుత్వం చేపడుతున్న బడిబాట కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు గడపగడపకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, విద్యా కార్యక్రమాలు, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం తదితర అంశాలను వివరిస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను సైతం ప్రభుత్వ బడుల వైపు తీసుకువస్తున్నారు.ఆర్థిక స్థోమత లేని కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భరించలేక గతంలో పిల్లలను చదువుకు దూరంగా ఉంచిన పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరగడంతో ఆ పిల్లలు కూడా బడి బాట పడుతున్నారు.పిల్లలు 165 మంది.మరి ఉపాధ్యాయులు ఎంతమంది?పాఠశాలలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య పెరగకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అదనపు బోధనా భారం పడుతోందని స్థానికులు చెబుతున్నారు. తరగతుల నిర్వహణ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, విద్యా ప్రమాణాలను కొనసాగించడం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సారు.మా పాఠశాలకు ఇంకో సార్లను పంపించరాదే'' అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు.అధికారుల దృష్టికి వెళ్లిందా?165 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల పరిస్థితి విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందా? వెళితే అదనపు ఉపాధ్యాయుల నియామకంపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదు? ప్రస్తుతం పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంకా ఎంతమంది అవసరం? ఉపాధ్యాయుల కొరతతో తరగతుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి? అనే ప్రశ్నలకు విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.నారా లోకేష్ లక్ష్యానికి క్షేత్రస్థాయిలో బలం కావాలి పేదింటి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం సానుకూల పరిణామమే. అయితే పిల్లల సంఖ్య పెరిగే చోట ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెరగాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య పెరగడం సమస్య కాదు.. అది ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉంది.ఇకనైనా అధికారులు మేల్కోనాలిగోవర్ధనపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, అవసరమైన అదనపు సిబ్బంది, తరగతుల నిర్వహణ పరిస్థితులపై విద్యాశాఖ అధికారులు వెంటనే సమగ్రంగా పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు.పిల్లలను బడికి తీసుకురావడమే కాదు.బడికి వచ్చిన ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య అందేలా చూడాలి అని తల్లిదండ్రులు అంటున్నారు. పిల్లలు చదువుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.. తల్లిదండ్రులు పంపడానికి సిద్ధంగా ఉన్నారు.. ఉపాధ్యాయులు బోధించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక విద్యాశాఖ చేయాల్సింది ఒక్కటే,అవసరమైన చోట, అవసరమైనంత మంది ఉపాధ్యాయులను వెంటనే నియమించడం.165 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకముందే అధికారులు స్పందించాలని, సారు.మా బడికి సార్లను పంపించరాదే" అన్న తల్లిదండ్రుల విజ్ఞప్తికి తక్షణ పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీసిటీలో అలరించిన సంగీత విభావరిభక్తి ,కీర్తనలతో ,పరవశించిన శ్రోతలు.. కళాకారులకు ఘన సత్కారం




శ్రీ సిటీ ,ఆగస్టు,22(శ్రీ చక్ర)శ్రీసిటీ: ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి' ఆధ్వర్యంలో శనివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం శ్రోతలను విశేషంగా అలరించింది. సూళ్లూరుపేట కేఎస్ కళానిలయానికి చెందిన కుమారి కంచెర్ల చంద్రలేఖ బృందం అన్నమాచార్యులు, శ్రీరామదాసు తదితర వాగ్గేయకారుల భక్తి కీర్తనలను మధురంగా ఆలపించింది.గణపతి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం కుమారి మోక్షిత శ్రీమద్భగవద్గీత పఠనం చేశారు. ఆ తర్వాత చంద్రలేఖ, వంశీ, మాచర్ల బత్తినయ్య ఆలపించిన భక్తిగీతాలతో సంగీత విభావరి శ్రవణానందంగా, రసమయభరితంగా సాగింది. భక్తి కీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.గాయకులకు సంగీత కళాకారులు మాచర్ల బత్తినయ్య (కీబోర్డ్), కొండ వీరస్వామి (తబల) వాయిద్య సహకారం అందించారు. వారి సంగీత సహకారం కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చింది.కళాకారులకు ఘన సత్కారంకార్యక్రమం అనంతరం శ్రీవాణి తరఫున కళాకారులను ఘనంగా సత్కరించారు. శ్రీసిటీ ఉద్యోగులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, సాంస్కృతిక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంగీత విభావరిని ఆస్వాదించారు.శ్రీసిటీ పచ్చని పరిసరాలు, ఆలయ ప్రశాంత వాతావరణం మధ్య భక్తి, సాహిత్యం, సంగీతం సమ్మేళనంగా సాగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ, అన్నప్రసాదం పంపిణీ చేశారు. అలాగే శనివారం ఉదయం ఆలయంలో సంప్రదాయ గోపూజ నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కార్యక్రమ ఏర్పాట్లను శ్రీసిటీ పీఆర్ ప్రతినిధి పల్లేటి బాలాజీ పర్యవేక్షించారు.

## పరిశుభ్రత అందరి బాధ్యత: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలుపుదాం: అదనపు కమిషనర్ శారదా దేవి



తిరుపతి, ఆగష్టు 22(శ్రీచక్ర): తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాము లు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవ ఎనలేనిదని ఆయన అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతా లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్పోరే షన్ అధికారులు శుభ్రపరిచారు. స్వచ్ఛాంధ్రకు కట్టుబడి పరిశుభ్రతలో భాగస్వాములవుతామని ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా పని చేస్తున్నా రని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిత్యం నగరానికి వచ్చే వేలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల సేవ ఎనలేనిదని ఆయన చెప్పారు. నగరంలో మూడు షిఫ్టుల్లో పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ ప్రజలు పడవేయరాదని అదనపు కమిషనర్ శారదా దేవి కోరారు. పరిశుభ్ర తిరుపతి సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ ఎస్కే బాబు, హెల్త్ ఆఫీషర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్ , ఆర్ ఓ లు సేతు మాధవ్, రవి, డిఈలు పాల్గొన్నారు.

## టీబీ నివారణకు ముందస్తు పరీక్షలు తప్పనిసరి



బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 22 (శ్రీచక్ర): టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయవ్యాధి అనుమానితులు, హాని పొంచి ఉన్న వర్గాలకు ముందస్తుగా టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని.బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశ్వర్లు అంగన్వాడీ సిబ్బందికి టీబీ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, రక్తంతో కూడిన కఫం, ఆయాసం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.60 ఏళ్లు పైబడిన వారు, ధూమపానం, మద్యపానం చేసేవారు, హెచ్ఐవీ బాధితులు, బీపీ, మధుమేహంతో బాధపడుతున్న వారు, టీబీ రోగులతో సన్నిహితంగా జీవించేవారు, ఫ్యాక్టరీ కార్మికులు వంటి హాని పొంచి ఉన్న వర్గాలు ప్రత్యేకంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.టీబీ నిర్ధారణ అయితే ప్రభుత్వం ద్వారా ఉచితంగా చికిత్స అందించడంతో పాటు పోషకాహారం కోసం ఆర్థిక సహాయం కూడా అందుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందాలని, టీబీ రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ప్రాథమిక స్థాయి సీఆర్‌సీ సమావేశం



బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 22 (శ్రీచక్ర): బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో శనివారం ప్రాథమిక స్థాయి సీఆర్‌సీ సమావేశం నిర్వహించారు. సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు, మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ సమావేశాన్ని పర్యవేక్షించారు. 2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాల వినియోగం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, లెర్నింగ్ గ్యాప్‌ను తగ్గించే చర్యలు, బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని అధికారులు సూచించారు. సమావేశంలో పలు విద్యా అంశాలపై ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో భక్తిశ్రద్ధలతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ అన్నదాన సేవ

తిరుపతి, ఆగస్టు 22(శ్రీచక్ర):శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం తిరుపతి టీ.కె. స్ట్రీట్ సమీపంలోని కొత్త వీధి వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమానికి కె. రూపేంద్ర నాయుడు అన్నదాతగా సహకరించారు. "సేవే లక్ష్యం ? సమాజమే స్ఫూర్తి" అనే నినాదంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవికుమార్, గౌరవ అధ్యక్షులు గుండ్రాజు సుకుమార్, సభ్యులు అనిల్ కుమార్, శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త వినోద్ రాయల్, అన్నదాత రుపేంద్ర నాయుడు సతీమణి, నీరజ, నాగవేణి అమ్మ, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ రైస్‌తో బోలేడు లాభాలు.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే వదిలిపెట్టరు



బ్లాక్ రైస్, ఎమ్పెరర్ రైస్ లేదా ఫార్బిడెన్ రైస్గా కూడా పిలవబడుతుంది. ఇది అధిక పోషకాలతో నిండిన ప్రత్యేకమైన రకం రైస్. ఈ రైస్ లో ఉన్న విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల శక్తి దానిని "సూపర్ ఫుడ్"గా నిలబెడుతుంది. చరిత్రలో దీన్ని చైనా రాజవంశానికి మాత్రమే అందుబాటులో ఉండే రైస్‌గా గుర్తించారు, అందుకే దీన్ని "నిషేధిత రైస్" అని కూడా పిలిచారు. ఆరోగ్య ప్రయోజనాలు యాంటీఆక్సిడెంట్ల శక్తి బ్లాక్ రైస్ లో ఆంథోసైనిన్ అనే రసాయనం అధికంగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కేన్సర్, గుండె జబ్బులు వంటి సమస్యల నుండి రక్షణ కల్పిస్తుంది. ఆంథోసైనిన్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో, కణజాలాల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బ్లాక్ రైస్ లో ఐరన్, విటమిన్ ఇ, జింక్ వంటి ఖనిజాలు , విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనిర్మాణంలో, చర్మ ఆరోగ్యంలో, ఇమ్యూన్ సిస్టమ్ బలపరిచే పనిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఆహారాలతో నిద్రలేమి సమస్యకు చెక్.. హాయిగా నిద్రపోండి!!" హృదయ ఆరోగ్యం బ్లాక్ రైస్ లో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె నాళాల్లో కాషాయాలను తగ్గిస్తుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తుంది. డయాబెటిస్ నియంత్రణ బ్లాక్ రైస్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉన్న అధిక ఫైబర్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ అంతటా సమానంగా విడుదలవుతుంది. "అటుకులతో చేసిన ఆహారం తింటున్నారా?" బరువు తగ్గించడంలో సహాయపడుతుంది బ్లాక్ రైస్ లో అధికమైన డైట్ ఫైబర్ కారణంగా దీనిని తినడం వల్ల ఎక్కువ సేపు తృప్తిగా ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో మరియు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బ్లాక్ రైస్‌లోని ఆంథోసైనిన్ మిశ్రమాలు చర్మానికి మేలు చేస్తాయి. బ్లాక్ రైస్ ను ఆహారంలో చేర్చడం వృద్ధాప్య ఛాయలను తగ్గించి చర్మానికి అందాన్ని అందిస్తుంది. పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న లివర్ డిటాక్సిఫికేషన్ బ్లాక్ రైస్ లో యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు ఉన్నందున ఇది లివర్‌ను డిటాక్సిఫై చేస్తుంది. ఇది హానికరమైన టాక్సిన్లను తొలగించి లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా దీని యాంటీఆక్సిడెంట్ శక్తి కణజాల రక్షణకు సహాయపడుతుంది. కేన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయకంగా ఉంటుంది. బ్లాక్ రైస్ ను పులావు, సలాడ్, లేదా డ్రింక్స్ రూపంలో ఉపయోగించవచ్చు. ఇది సాధారణ రైస్ కంటే ఎక్కువ సమయం ఉడకడానికి పడుతుంది, కానీ దాని పోషక విలువ దీనిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. బ్లాక్ రైస్ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలనుకునే వారందరికీ అనువైన ఆహారం. ఇది కేవలం రుచి మాత్రమే కాదు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చడం ద్వారా ఆరోగ్యాన్ని బలపరుచుకోవచ్చు.

# బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటున్నారా? ఇది దంతాలను దెబ్బతీస్తుందా?

బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినడం సాంప్రదాయంగా చాలా మందికి అలవాటే. అయితే దంతాలు తోముకున్న వెంటనే ఆహారం తీసుకోవడం సరైనదేనా? తింటే ఏమవుతుంది.ఇది తరచుగా మనం ఎదుర్కొనే ప్రశ్న. దీనిపై వైజ్ఞానిక అభిప్రాయం ,ఆరోగ్య దృష్టిలో కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దంత నిపుణుల అభిప్రాయం ప్రకారం, టిఫిన్ తినడానికి ముందు బ్రష్ చేయడం మంచి అలవాటు. ఇది నోటి శుభ్రతను మెరుగుపరుస్తుంది, అయితే టిఫిన్ తినడంలో కొంత విరామం పెట్టడం మంచిది. దంతాలను తోముకోవడం ఎందుకు ముఖ్యం? ప్లాక్ తొలగించడం: దంతాలపై పేరుకుపోయే ఆహారపు అవశేషాలు, బ్యాక్టీరియా కలిసి ప్లాక్ అనే పొరను ఏర్పరుస్తాయి. ఈ ప్లాక్ దంతాల ఎనామెల్‌ను దెబ్బతీసి, క్యావిటీలకు కారణమవుతుంది. బ్రష్ చేయడం ద్వారా ఈ ప్లాక్‌ను తొలగించి, దంతాలను రక్షిస్తాయి. బ్యాక్టీరియా ప్లాక్‌లో పెరిగి, దంత క్షయం, చిగుళ్ల వ్యాధులకు కారణమవుతాయి. కనుక బ్రష్ చేయడం ద్వారా ఈ బ్యాక్టీరియాను తొలగించి, నోటి ఆరోగ్యాన్ని కాపాడుకుంటాము. "ఖాళీ కడుపుతో ఈ ఒక్క జ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!" బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలు: ఎనామెల్ ఎరోషన్: దంతాల ఎనామెల్ ఒక రకమైన మినరల్. బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకుంటే, ఎనామెల్ సున్నితంగా మారి, ఆహారంలోని ఆమ్లాలు దానిని దెబ్బతీస్తాయి. దీని వల్ల దంతాలు పసుపు రంగులోకి మారి, సున్నితంగా మారతాయి. బ్రష్ చేసిన తర్వాత వెంటనే ఆహారం తీసుకుంటే, మళ్ళీ ప్లాక్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రష్ చేయడం వల్ల కలిగే ప్రయోజనం తగ్గిపోతుంది. ఎనామెల్ దెబ్బతినడం వల్ల దంతాలు చల్లని, వేడి ఆహారాలకు సున్నితంగా మారతాయి. "పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!' పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న జీర్ణవ్యవస్థపై ప్రభావం: బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటే నోటిలో సలైవా ఉత్పత్తి తగ్గి జీర్ణక్రియ కొంత నెమ్మదిగా జరిగే



అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, టిఫిన్‌లో ఉన్న కార్బోహైడ్రేట్లు సంపూర్ణంగా జీర్ణం కావడానికి సమయంపడుతుంది. అటు టూత్‌పేస్ట్‌లో ఉండే పదార్థాలు, ముఖ్యంగా ఫ్లోరైడ్, నోటి రుచిని తాత్కాలికంగా మార్చుతాయి. ఇది టిఫిన్‌లోని రుచులను ఆస్వాదించకుండా చేస్తుంది. బ్రష్ తర్వాత నోట్లో జూఊ స్థాయి: బ్రష్ చేసిన వెంటనే నోట్లోని జూఊ స్థాయి అల్కలైన్‌గా మారుతుంది. ఇది కొంతకాలం వరకు ఆహారాన్ని జీర్ణించడంలో అవరోధం కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఆహారం తినడం కొద్దిగా ఆలస్యం చేస్తే మంచిది. బ్రష్ చేసిన వెంటనే కాకుండా 10-15 నిమిషాల తర్వాత టిఫిన్ వంటి ఆహారాలు తినడం ఉత్తమం. ఈ సమయం గరిష్టమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తిని అందిస్తుంది. సరైన అలవాట్లు: బ్రష్ చేసిన తర్వాత సాధారణ నీటితో నోటిని శుభ్రం చేయండి. తర్వాత తగిన విరామం ఇచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. టిఫిన్ తర్వాత మళ్లీ బ్రష్ చేయకపోయినా, నోటి శుభ్రత కోసం గార్గిల్ చేయడం ఉత్తమం. బ్రష్ చేసిన వెంటనే పుల్లటి పండ్లు, జ్యూస్‌లు, సోడా వంటి ఆమ్లత్వం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది కాదు. అయితే, ఒకవేళ మీరు బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినక తప్పకపోతే, కనీసం 30 నిమిషాల తర్వాత తినడం మంచిది.

# మిరియాలు మన ఆరోగ్యానికి చేసే మేలు మరువతరమా!

మనం వంటల్లో ప్రతిరోజు మిరియాలు వాడుతూ ఉంటాం. మిరియాలు మనం ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసులలో ఒకటి. ఇది మనం తినే ఆహారాలలో ఘటైన రుచిని ఇవ్వడంతో పాటు మనకు తెలియకుండానే మనకు ఎంతో ఆరోగ్యాన్ని కూడా ఇస్తుంది. మసాలా దినుసుల రారాజుగా చెప్పే మిరియాలను ప్రతిరోజు ఆహారంలో పరిమితంగా వినియోగిస్తే మిరియాలలో ఉండే ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి దోహదం చేస్తాయి. మిరియాలలో పోషకాలు మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. మిరియాలలో బోలెడన్ని పోషకాలు ఉంటాయి. మిరియాలలో విటమిన్ సి, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ కే, కాపర్, ఐరన్ మరియు మాంగనీస్ ఉంటాయి. మిరియాలలో సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ మరియు సోడియం చాలా తక్కువగా ఉంటాయి. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" మిరియాలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మిరియాలు మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు మన శరీరానికి ఎంతో బాగా దోహదం చేస్తాయి. డయాబెటిస్ రాకుండా మిరియాలు మనలను కాపాడుతాయి. మిరియాలు మన పోషకాల శోషణ పెంచుతాయి. మిరియాలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిరియాలతో ఈ అనారోగ్య సమస్యలకు చెక్ నరాల సంబంధిత సమస్యలు ఉన్నవారు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలు మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతోపాటు మన బరువు తగ్గడానికి మిరియాలు ఎంతో బాగా దోహదం చేస్తాయి. గొంతు నొప్పి జలుబు, వైరల్ ఫీవర్ వంటి ఇబ్బందులతో బాధపడేవారు మిరియాలు ఆహారంలో భాగంగా తీసుకుంటే వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలతో కీళ్ళవాతం నుండి ఉపశమనం మిరియాలు యాంటీసెప్టిక్ గా ఉపయోగపడతాయి. ఆర్థరైటిస్ తో బాధపడే వారికి కూడా మిరియాలు, కీళ్లవాతం నుంచి ఉపశమనం పొందడానికి దోహదం చేస్తాయి. ఇక ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మిరియాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే చాలా మంచిది. అయితే మిరియాలను మితంగానే తీసుకోవాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.



# ఉదయాన్నే మొలకలు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?




మొలకలలో విటమిన్ సి, ఫైబర్, జింక్, ఇనుము, కాల్షియం, ఫోలెట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మొలకల్లో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గి జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి మొలకలు చాలా సహాయపడతాయంటున్నారు.ఉదయం మొలకలు తినడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. మొలకలు పోషకాల గని. వీటిని ఉదయం తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మొలకలు తినడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు: మొలకలు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఉదయం మొలకలు తినడం వల్ల మనం రోజంతా చురుగ్గా ఉంటాము.మొలకల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకం నివారిస్తుంది. మొలకల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తాయి. "ప్రతిరోజూ గుడ్డు తింటే గుండె ఆరోగ్యానికి మంచిదా? చెడ్డదా?." మొలకలు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఆహారం. ఇవి ఎక్కువసేపు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తాయి. దీంతో మనం అనవసరంగా తినడం నివారిస్తాయి.మొలకల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును తగ్గిస్తాయి, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.మొలకల్లో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని స్వేచ్ఛా రాశుల నుండి రక్షిస్తాయి. ఇవి ముడతలు పడకుండా నిరోధిస్తాయి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఏ రకమైన మొలకలు తినాలి? పెద్ద వరి మొలకలు: ఇవి ప్రోటీన్, ఫైబర్‌కు మంచి మూలం. కంది మొలకలు: ఇవి ఐరన్, కాల్షియంకు మంచి మూలం. మినప మొలకలు: ఇవి విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్‌కు మంచి మూలం. ఎలా తినాలి? సలాడ్‌లలో: మొలకలను సలాడ్‌లలో వేసుకొని తినవచ్చు. సూప్‌లలో: సూప్‌లలో వేసుకొని తినవచ్చు. స్మూతీలలో: స్మూతీలలో వేసుకొని తినవచ్చు. సాంబార్‌లో: సాంబార్‌లో వేసుకొని తినవచ్చు. " చికెన్ పచ్చడి తింటున్నారా..?! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ముఖ్యమైన విషయం: మొలకలను శుభ్రంగా కడిగి, తగినంత నీరు పోసి, చీకటి ప్రదేశంలో వేసి మొలకలు వేయాలి. మొలకలు వేసిన తర్వాత వాటిని రోజుకు రెండుసార్లు కడిగి, తడి లేకుండా వేయాలి. ముగింపు: మొలకలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని తరచూ తినడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శీతాకాలంలో ఆకుకూరలు వీరికి డేంజర్... తెలుసుకోండి!

చాలామంది ఆకుకూరలను ఇష్టంగా తింటారు. ఆకుకూరలలో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని బలంగా నమ్ముతారు. ప్రతిరోజు ఆకుకూరలను తింటే ఆరోగ్యం అని కూడా చాలామంది భావిస్తూ ఉంటారు. అయితే ఆకుకూరలు తినడం మంచిది అయినప్పటికీ అతిగా ఆకుకూరలను తినడం ఏమాత్రం మంచిది కాదు. వర్షాకాలంలోనూ, శీతాకాలంలోనూ కొన్ని రకాల ఆకుకూరలను తినడం కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఇబ్బంది కలిగిస్తుంది. ఆకుకూరలతో ఆరోగ్యం ఒకరకంగా చెప్పాలంటే కొంతమందికి ఆకుకూరలు ఎక్కువగా తినడం విషంతో సమానం అని చెప్పొచ్చు. ఇక శీతాకాలంలో ఎవరు ఎక్కువగా ఆకుకూరలు తినకూడదు? తినడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆకుకూరలు నిస్సందేహంగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతిరోజు ఏదో ఒక ఆకుకూరను ఆహారంగా తీసుకుంటే ఉత్సాహంగా ఉండేందుకు దోహదం చేస్తుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?" ఆకు కూరలలో ఫుల్ పోషకాలు ఆరోగ్యం కోసం వేలు, లక్షలు ఖర్చు పెట్టేవారు ఆకుకూరలతో ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ఆసుపత్రి ఖర్చులు కొంతవరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతారు. ఆకుకూరల్లో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండడం, ప్రోటీన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండడం వంటి కారణాలతో అవి మన ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని చెబుతారు. వీళ్ళు ఆకుకూరలు తినొద్దు అయితే ప్రస్తుతం శీతాకాలం కావడంతో మార్కెట్లో రకరకాల ఆకుకూరలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ముఖ్యంగా శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలు తినకూడని వారు ఎవరు అంటే.. గ్యాస్ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఆకుకూరలు ఎక్కువగా తినకూడదు. ఆకుకూరలలో ఎక్కువగా ఫోలేట్ ఉంటుంది ఇది గ్యాస్ సమస్యను మరింత తీవ్రతరం చేసి వారిని ఇబ్బందికి గురిచేస్తుంది.5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ఆఎ అట.. ఈ సమస్యలుంటే ఎక్కువ ఆకుకూరలు తినరాదు ఇక అలర్జీ సమస్యలతో బాధపడేవారు, గర్భిణీలు శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ఆకుకూరల్లో ఆక్సలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇది అలర్జీ సమస్యను మరింత పెంచుతుంది. అంతేకాదు కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. శీతాకాలంలో కీళ్ల నొప్పులు ఎక్కువ బాధిస్తాయి. అటువంటివారు ఆకుకూరలు తింటే ఆ సమస్య మరింత పెరుగుతుంది . "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" హై బీపీతో పాటు ఈ సమస్యలున్న వారు ఆకుకూరలు తినకండి కిడ్నీ సమస్యలతో బాధపడే వారు కూడా ఎక్కువ ఆకుకూరలను తినకుండా ఉంటేనే మంచిది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు కూడా ఎక్కువ ఆకుకూరలకు దూరంగా ఉండాలి..అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు ఆకుకూరలను ఎక్కువగా తినకూడదు. ఇది ప్రయోజనాన్ని చేకూర్చటానికి బదులు ఆరోగ్యానికి హాని చేస్తుంది. కాబట్టి ఈ సీజన్లో ఎక్కువ అక్కూరలకు దూరంగా ఉండటం మంచిది



# స్పోర్ట్స్ న్యూస్

## పరాజయాలను పతనంగా చూడొద్దు.. భారత టెస్టు క్రికెట్ గాడి తప్పలేదు: గంభీర్



భారత టెస్టు క్రికెట్ గాడి తప్పలేదని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. ఇటీవల ఎదురైన పరాజయాలను జట్టు పతనంగా చూడొద్దని తెలిపాడు. ర్యాంకింగ్స్, సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, వ్యూస్ తనకు పట్టవని.. ట్రోఫీలు గెలవడమే తన పని అని గంభీర్ వెల్లడించాడు. భారత్-శ్రీలంక రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబో వేదికగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో శనివారం గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. టీమిండియా ప్రదర్శనపై వస్తోన్న విమర్శల గురించి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'నాకు ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, వ్యూస్, విమర్శలతో నాకు పని లేదు. మేం టెస్టుల్లో ఇబ్బంది పడుతున్నామనే వాదనలో అర్థం లేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. నా పని ట్రోఫీలు గెలవడం. నేను దాని గురించే ఆలోచిస్తా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో భారత జట్టులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. జట్టు ఇంకా పరివర్తన దశలోనే ఉంది. కొలంబో టెస్టులో తుది జట్టును ఎంపిక చేసేటప్పుడు 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని బరిలోకి దింపేందుకు ప్రయత్నిస్తాం. కుల్‌దీప్ యాదవ్ మంచి బౌలర్. అయితే కొన్ని సందర్భాల్లో నిర్ణయం కెప్టెన్‌పైనా ఆధారపడి ఉంటుంది. ఒకటి, రెండు మ్యాచ్‌ల ఆధారంగా ఆటగాళ్లపై వేటు వేసేలా నిర్ణయం తీసుకునే ఉద్దేశం లేదు. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు సహజం.. యువ ఆటగాళ్లకు తగినంత సమయం ఇచ్చి అండగా నిలవాల్సిన అవసరం ఉంది' అని గంభీర్ వివరించాడు.శ్రీలంకతో ప్రస్తుతం రెండు టెస్టుల సిరీస్ జరుగుతున్నప్పటికీ.. భవిష్యత్తులో మూడు టెస్టుల సిరీస్‌లే మెరుగైనవని గంభీర్ అభిప్రాయపడ్డాడు. 'మూడు టెస్టుల సిరీస్ అనేది ఆదర్శవంతమైనది. మ్యాచ్‌ల మధ్య తక్కువ సమయం ఉన్నా శరీరాన్ని ఎలా సిద్ధం చేసుకోవాలో మాకు తెలుసు. అవసరమైతే బౌలర్లకు విశ్రాంతి ఇస్తాం. ఒక జట్టు తొలి టెస్టులో ఓడిపోతే.. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుంది. గాలే పిచ్‌పై సంతృప్తికరంగా అనిపించింది. కొలంబోలోనూ మంచి టెస్టు వికెట్ లభిస్తుందని ఆశిస్తున్నాం' అని గంభీర్ వెల్లడించాడు.

## వెనక్కి తగ్గం.. భారత్‌తో మ్యాచ్ ఆడుతాం: బ్రెజిల్ ఫుట్‌బాల్ సమాఖ్య

భారత్ - బ్రెజిల్ జట్ల మధ్య అక్టోబర్ 3న ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని రెండు రోజుల క్రితం భారత ఫుట్‌బాల్ స్టార్, మాజీ కెప్టెన్ బైఛుంగ్ భూటియా సూచించాడు. అతడి వ్యాఖ్యలపై తాజాగా బ్రెజిల్ ఫుట్‌బాల్ సమాఖ్య (సీబీఎఫ్) స్పందించింది. అక్టోబర్‌లో భారత్‌తో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడుతామని, తమ ప్రణాళికల్లో ఎలాంటి మార్పులు లేవని బ్రెజిల్ స్పష్టం చేసింది.'అభిమానుల కోసం మేం భారత్‌కు వస్తున్నాం. గత ప్రపంచ కప్‌లో మా జట్టుకు భారతీయులు మద్దతుగా నిలిచారు. అందుకు కృతజ్ఞతగానే ఈ మ్యాచ్‌ను ఆడేందుకు అక్కడికి వస్తున్నాం. అలాగే మంచి ప్రదర్శన ఇవ్వడానికి భారత్‌కు వెళ్లడం సరైన నిర్ణయమేనని భావిస్తున్నాము. బయట నుంచి ఎవరో ఏదో వ్యాఖ్యలు చేసినంత మాత్రాన.. మేము వెనక్కి తగ్గము. బాయ్‌కాట్ పిలుపు వల్ల మేము ప్రభావితం కాలేదు' అని బ్రెజిల్ జట్టు కోఆర్డినేటర్ రోడ్రిగో వ్యాఖ్యానించారు.రెండు రోజుల క్రితం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియాన్ని బ్రెజిల్ ఫుట్‌బాల్ సమాఖ్య ప్రతినిధి బృందం సందర్శించింది. మైదానాన్ని పరిశీలించి నివేదికను తయారు చేసింది. పిచ్‌పై గడ్డి సాంద్రత తక్కువగా ఉందని, దీనివల్ల ఆటగాళ్లకు గాయాలయ్యే అవకాశముందని ఆ నివేదికలో పేర్కొంది. పిచ్‌పై గడ్డి సాంద్రతను పెంచడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది.



## నిప్పులు చెరిగిన స్టార్క్.. 64 పరుగులకే బంగ్లా ఆలౌట్



మాకే వేదికగా రెండో టెస్టులో బంగ్లాదేశ్‌కు ఆస్ట్రేలియా దిమ్మతిరిగే షాకిచ్చింది. తొలి టెస్టులో ఘోర ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటున్నట్లుగా ఆసీస్ బౌలర్ మిచెల్ స్టార్క్ విజృంభించాడు. అతడి దెబ్బకు బంగ్లాదేశ్ 64 పరుగులకే కుప్పకూలింది. స్టార్క్, కమిన్స్ బంతితో నిప్పులు చెరగడంతో బంగ్లా బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. షోరిఫుల్ ఇస్లామ్ 14 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలానే నలుగురు బంగ్లా బ్యాటర్లు ఖాతా తెరవకుండానే వెనుదిరగడం గమనార్హం. మరో ముగ్గురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్‌లో తొలి బంతికే వికెట్ తీసిన మిచెల్ స్టార్క్.. నాలుగో ఓవర్ పూర్తయ్యేలోపు ఐదు వికెట్ల ఘనత సాధించాడు. మొత్తంగా కేవలం 12 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. స్టార్క్ తోడు కమిన్స్ సైతం విజృంభించి మూడు వికెట్లు పడగొట్టాడు. హాజిల్‌వుడ్ ఒక వికెట్ సాధించాడు. ఆరు వికెట్లు తీసిన స్టార్క్ టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో టాప్-10లోకి ప్రవేశించాడు.స్టార్క్107 టెస్టుల్లో 441 వికెట్లు పడగొట్టాడు. జాబితాలో శ్రీలంక క్రికెట్ దిగ్గజం మురళీధరన్ (800 వికెట్లు) తొలి స్థానంలో, ఆసీస్ స్టార్ ప్లేయర్ షేన్ వార్న్ (708 వికెట్లు), ఇంగ్లండ్ స్టార్ జేమ్స్ అండర్సన్ (704 వికెట్లు) రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. టాప్-10లో ఉన్న బౌలర్లలో నాథన్ లియోన్ (568 వికెట్లు) , స్టార్క్ మాత్రమే ప్రస్తుతం ఆటల్లో కొనసాగుతున్నారు.

## పోర్చుగల్ తరఫున సెంచరీ బాదిన ఆసీస్ మాజీ క్రికెటర్!

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్, ఆల్ రౌండర్ మోయిసెస్ హెన్రిక్స్ ప్రస్తుతం పోర్చుగల్ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే సంచలన ప్రదర్శనతో హెన్రిక్స్ అదరగొడుతున్నాడు. తాజాగా చెక్ రిపబ్లిక్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 51 బంతుల్లోనే 12 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 111 పరుగులు చేసి అజేయ శతకం సాధించాడు. 39 ఏళ్ల హెన్రిక్స్ కెరీర్‌లో ఇదే తొలి అంతర్జాతీయ శతకం కావడం విశేషం.ఈ అద్భుత ప్రదర్శనతో పోర్చుగల్ జట్టు 20 ఓవర్లలో 211/6 భారీ స్కోర్ సాధించింది. అనంతరం వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో పోర్చుగల్ 91 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో పోర్చుగల్ జట్టు ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచ కప్ 2028 సబ్ రీజినల్ యూరోప్ క్వాలిఫయర్ గ్రూప్-సి లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.పోర్చుగల్ తరుపున అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్‌లోనే అజేయంగా 66 పరుగులు చేసిన హెన్రిక్స్, తాజాగా ఈ శతకంతో జట్టు విజయావకాశాలను మరింత మెరుగుపరిచాడు. పోర్చుగల్‌ను 2028 టీ20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధించాలంటే హెన్రిక్స్ పాత్ర అత్యంత కీలకంగా మారనుంది.

## కోహ్లీ కాదు సచినే గొప్ప.. ఆ దేశాల్లోనే అసలు సత్తా తెలుస్తుంది: ఆకాశ్ చోప్రా



భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ మధ్య పోలిక మరోసారి చర్చనీయాంశంగా మారింది. సౌతాఫ్రికా మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్.. సీమింగ్ పరిస్థితుల్లో సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అంటూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన అభిప్రాయాన్ని చెప్పాడు. సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో ప్లేయర్ల గణాంకాలను పరిశీలిస్తే వారి అసలు సామర్థ్యం తెలుస్తుందని చోప్రా వెల్లడించాడు.'సేనా దేశాల్లోనే ప్లేయర్ల అసలు సత్తా తెలుస్తుంది. సచిన్ 63 మ్యాచ్‌ల్లో 5,387 పరుగులు చేశాడు. అతడి సగటు 51.30. 17 సెంచరీలు, 23 అర్ధసెంచరీలు ఉన్నాయి. కోహ్లీ 48 మ్యాచ్‌ల్లో 3,781 పరుగులు చేశాడు. అతడి సగటు 41.54. సెంచరీలను పక్కనపెట్టినా సగటులో గణనీయమైన తేడా ఉంది. అయితే దక్షిణాఫ్రికాలో మాత్రం కోహ్లీ సచిన్‌ను అధిగమించాడు. అక్కడ సచిన్ 15 టెస్టుల్లో 1,161 పరుగులు చేసి 46.44 సగటుతో కొనసాగగా.. ఐదు సెంచరీలు సాధించాడు. కోహ్లీ తొమ్మిది మ్యాచ్‌ల్లో 49.50 సగటుతో 2 సెంచరీలు, 4 అర్ధసెంచరీలు నమోదు చేశాడు. దక్షిణాఫ్రికా పిచ్‌పై బ్యాటింగ్ చేయడం సులువైన విషయం కాదు. అక్కడ అందరి సగటూ పడిపోతుంది. సచిన్ సగటు కూడా 46.44కి తగ్గింది. కానీ కోహ్లీ అక్కడ 49.50 సగటుతో సచిన్‌ను అధిగమించాడు. సచిన్‌పై కోహ్లీ పైచేయి సాధించిన ఏకైక దేశం ఇదే. కానీ మిగతా మూడు దేశాల్లో సచిన్‌దే ఆధిపత్యం. దీనిబట్టి నా అభిప్రాయం ప్రకారం.. సచినే గొప్ప' అని చోప్రా వివరించాడు.

## డీఆర్ఎస్ తీసుకోవాలని బంగ్లాను రెచ్చగొట్టిన స్మిత్.. అంపైర్ వార్నింగ్



ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు ఆసక్తికరంగా కొనసాగుతోంది. అయితే తొలి రోజే మైదానంలో ఓ వివాదాస్పద ఘటన చోటు చేసుకుంది. ఆసీస్ స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్.. బంగ్లాదేశ్ ప్లేయర్లను డీఆర్ఎస్ తీసుకోవాలని రెచ్చగొట్టినట్లు కనిపించడంతో అంపైర్ అతడిని హెచ్చరించారు. తొలి టెస్టులో బంగ్లా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈసారి ఆసీస్ ప్లేయర్లు అగ్రెసివ్‌గా ఆడుతున్నారు. అయితే స్టీవ్ స్మిత్ ఎందుకలా చేశాడంటే..ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. బంగ్లాదేశ్ పేసర్ తస్కిన్ అహ్మద్ వేసిన బంతి స్మిత్ ప్యాడ్లను తాకింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేయగా.. ఫీల్డ్ అంపైర్ నితిన్ మీనన్ నాటౌట్‌గా ప్రకటించారు. కెప్టెన్ నజ్ముల్ షాంటో డీఆర్ఎస్ తీసుకుందామా? అని తస్కిన్‌ను అడిగాడు. వద్దు.. ఆ బంతి కాస్త పైకి వెళ్తున్నట్లు కనిపించిందని తస్కిన్ చెప్పాడు. అక్కడే ఆ సంభాషణను వింటున్న స్మిత్ కలగజేసుకుని.. లేదు మీరు రివ్యూ తీసుకోండి అన్నట్లుగా వీడియోల్లో రికార్డు అయింది. కానీ బంగ్లా ప్లేయర్లు డీఆర్ఎస్ తీసుకోలేదు. తర్వాత రీప్లేల్లో స్మిత్ బంగ్లాదేశ్ ఫీల్డర్ల వైపు చేతులతో సంకేతాలు చేస్తూ కనిపించాడు. దీంతో అతడు ప్రత్యర్థి జట్టును డీఆర్ఎస్ తీసుకునేలా రెచ్చగొట్టాడనే చర్చ మొదలైంది. ఈ ఘటన అనంతరం ఫీల్డ్ అంపైర్లు నితిన్ మీనన్‌తో పాటు మరో అంపైర్ స్మిత్ వద్దకు వెళ్లి మాట్లాడారు. స్మిత్ కూడా వారితో కొద్దిసేపు చర్చించిన తర్వాత ఆట తిరిగి కొనసాగింది.ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసింది. బంగ్లాపై 101 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కామెరూన్ గ్రీన్(51×), నాథన్ లయాన్(10×) కొనసాగుతున్నారు. స్మిత్(42) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. బంగ్లా బౌలర్లలో షోరిఫుల్ ఇస్లామ్ 6 వికెట్లతో చెలరేగాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 64 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు సహా కెప్టెన్ షాంటో కూడా పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. బౌలర్ షోరిఫుల్ ఇస్లామ్(14) టాప్ స్కోరర్. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6, ప్యాట్ కమిన్స్ 3, హేజిల్‌వుడ్ 1 వికెట్ పడగొట్టారు.

## టెస్ట్ క్రికెట్ అభివృద్ధి చెందాలంటే వైభవ్ లాంటి ప్లేయర్లు ఆడాలి: ద్రవిడ్

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తనదైన ఆటతో 15 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక అతడి బ్యాటింగ్ శైలిని పలువురు దిగ్గజ క్రికెటర్లు ప్రశంసిస్తుంటారు. అంతేకాక అతడికి పలు సూచనలు సైతం చేస్తుంటారు. తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్, కోచ్ రాహుల్ ద్రవిడ్ సైతం ఈ యువ హిట్టర్ గురించి కీలక విషయాలను ప్రస్తావించారు

ఐర్లాండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ... వైభవ్ సూర్యవంశీకి టెస్టు క్రికెట్‌లోనూ అవకాశం కల్పించాలన్నారు. టెస్ట్ క్రికెట్ అభివృద్ధి చెందాలంటే వైభవ్‌లాంటి ఆటగాళ్లు ఆడాలని ద్రవిడ్ వెల్లడించారు. 15 ఏళ్ల వైభవ్‌ను రెడ్ బాల్ క్రికెట్‌లోనూ తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సూచించారు. వైభవ్ ప్రస్తుతం ఐపీఎల్, అంతర్జాతీయ టీ20ల ద్వారా వైట్‌బాల్ అనుభవం సంపాదిస్తున్నాడని, అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లో రెడ్‌బాల్ మ్యాచ్‌లు కూడా ఆడేలా చూడాలని ద్రవిడ్ అభిప్రాయపడ్డారు.దులీప్ ట్రోఫీ 2026లో ఈస్ట్ జోన్‌కు వైభవ్ ప్రాతినిధ్యం వహించనున్న నేపథ్యంలో ఈ టోర్నీ అతడి రెడ్‌బాల్ సామర్థ్యాలను పరీక్షించడానికి కీలకంగా మారనుందని ద్రవిడ్ అన్నారు. భవిష్యత్తులో



టెస్టు క్రికెట్‌కు ఎంపిక కావాలంటే ఇలాంటి అవకాశాలను అతడు సద్వినియోగం చేసుకోవాలని ద్రవిడ్ సూచించారు. ఇదే సమయంలో వైభవ్ విషయంలో క్రికెట్ అభిమానులకు ద్రవిడ్ కీలక సూచనలు చేశాడు.వైభవ్‌పై అంచనాలు పెట్టుకునే విషయంలో తొందరపడకూడదని ఆయన స్పష్టం చేశారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ పెద్ద స్థాయిలో విజయాలు సాధించాడని, భవిష్యత్‌లో కూడా ఆటలో హెచ్చుతగ్గులు సహజమేనని, అందుకే అతడికి తగినంత సమయం ద్రవిడ్ సూచించారు.



# సినిమా



## మమితా బైజు ..మరో మూవీతో సిద్ధం




'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



## అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

వాయిదా వార్తలను ఖండించిన టీమ్ , ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ – వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పూ లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రీ కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.




## రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్




అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.

## 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్

పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుండగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.





## ఓటీటీలోకి శ్రీనివాస మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**